ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సీఎం కావాలి

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి మోడి గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత గ్రామ అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ఆయన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ పేద వారినీ గుర్తించి చేయూతనివ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, కడలి ఏసు, కొల్లాబత్తుల రవి, శివాజీ, ముత్యాలరావు, తన్నీడి గిరి, రేవు రాంబాబు, సాధనాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లిఖితపూడిలో..

సీఎం జగన్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి సంక్షేమ అభివృద్ధిని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చారని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న పేర్కొన్నారు. నరసాపురం మండలంలోని లిఖితపూడి గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఎంపీపీ మైలాబత్తుల సోని అధ్యక్షతన జరిగిన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాలంటీర్లు, గృహసారధులతో కలిసి గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళి, కడలి రాంబాబు, చినమిల్లి చందు, ఇంజేటి జాన్‌కెనడీ, మైలాబత్తుల శ్రీను పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో..

నరసాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు రావాలన్నా రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి చైర్‌పర్సన్ బర్రి లీల సూచించారు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నరసాపురం పట్టణంలో పీచుపాలెం సచివాలయ పరిధిలో నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు, నాయకులు కేసరి గంగరాజు, వంగా శ్రీకాంత్ కన్నా, గోరు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

పెనుగొండ: ప్రతి ఇంటా సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే నని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. గురువారం కొడమంచిలి సచివాలయం -02 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి డిజిటల్ బోర్డు ఆవిష్కరణ, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. మాజీ మంత్రి పితాని రచ్చబండ పేరుతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు యల్లమెల్లి బేబీ రాజేష్, మన్నే సుబ్బారావు, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇలపర్రులో

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పెనుగొండ మండలం ఇలపర్రులో ఇంటంటికీ అందిన సంక్షేమాన్ని లబ్ధిదారులకు వివరించి, వారి అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబీ), జేసీఎస్ మండల కన్వీనరు సాక సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఇలపర్రు సచివాలయ కన్వీనరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

యలమంచిలిలో...

యలమంచిలి: రాష్ట్రాభివృద్ధికి ప్రజలంతా జగనన్నతో నడవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు కోరారు. శిరగాలపల్లి, యలమంచిలిలంక గ్రామాలకు సంబంధించి శిరగాలపల్లి గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో ఎటువంటి సిఫారసులకు, లంచాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేశారన్నారు. ముందుగా శిరగాలపల్లి గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదలీలో 25 పథకాల ద్వారా, పరోక్ష నగదు బదలీలో మరొక 8 పథకాల ద్వారా, గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన రూ.32.63 కోట్ల వివరాలతో కూడిన బోర్డులను ఆయన ప్రారంభించారు. అనంతరం శిరగాలపల్లి సెంటర్లో ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు వీరవల్లి నరసింహమూర్తి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చిలుకూరి మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ పైడి వెంకటేశ్వరరావు నాయకులు సజ్జా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, సర్పంచ్ గంటా శాంతకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, ఉప సర్పంచ్ ముద్దల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు చెప్పారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల గ్రామ సచివాలయం వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల సూచిక ఫ్లెక్సీని ఆవిష్కరించారు. శివదేవునిచిక్కాలో రూ.27.40కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్లు వివరించారు. సర్పంచ్ దిడ్ల మణివజ్రం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల సచివాలయ కన్వీనర్ పార్కి వెంకటరత్నం, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, పార్టీ నాయకులు దిడ్ల కృష్ణమూర్తి, పిల్లి శ్రీను, మేడిది శ్రీను పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 6వ సచివాలయ ఆవరణలో 16, 17వ వార్డులకు సంబంధించి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు సాలా నరసయ్య, గుణ్ణం సురేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, ఆలయాల చైర్మన్లు కోరాడ శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వరరావు (బాబు), నంబూరి గంగా పవన్, సచివాలయ కోకన్వీనర్ మోర్త గిరీష్ పాల్గొన్నారు.

పోడూరులో...

పోడూరు: జగనన్న సంక్షేమ పథకాలతో ఇంటింటా పండగ జరుగుతోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న అన్నారు. జగన్నాథపురం గ్రామంలో గురువారం సర్పంచ్ గుడాల శిరీష చంటి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలతో డిస్‌ప్లే ప్రదర్శించారు. ఇంటింటికీ పర్యటించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ ఖండవల్లి వాసు, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు బోసుపాముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: మోడి గ్రామంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: కొడమంచిలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



యలమంచిలి: శిరగాలపల్లిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాలలో ఫ్లెక్సీని ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పోడూరు: జగన్నాథపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

క్లుప్తంగా

డ్రెయిన్ నిర్మాణం ప్రారంభం



డ్రెయిన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

పెనుగొండ: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో వడలి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నట్లు గ్రామ సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు అన్నారు. గురువారం వడలిలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో డ్రయినేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వడలిలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీబాబీ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ మండల కన్వీనరు కాసాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండారు ప్రసాద్, కెల్లా సుబ్బయ్య పాల్గొన్నారు.

జాతీయ పత్రికా దినోత్సవం



జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: అధికారంలో ఉన్న వ్యక్తులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించకుండా విలువలతో కూడిన పరిపాలన సాగించేలా చేయడం కోసమే ప్రెస్ కౌన్సిల్ ఏర్పడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పత్రికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీప్రసాద్ మాట్లాడుతూ 16 నవంబర్ 1966లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించారన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి.త్రిమూర్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పత్రికలు పని చేస్తున్నాయని మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధా జోగిరెడ్డి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం నేపథ్యంలో గురువారం మార్టేరులో జర్నలిస్టులను సత్కరించారు. చిర్ల సత్యనారాయణరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, పెనుగొండ లక్ష్మి పాల్గొన్నారు.

వంటసామగ్రి అందజేత



బాధితులకు వంట సామగ్రి అందిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని మెంటేవారితోటలో ఇళ్లు దగ్ధమై నష్టపోయిన ఆరు కుటుంబాలకు సీపీఎం ఆధ్వర్యంలో వండర్‌కిడ్స్ స్కూల్ యాజమాన్యం అల్లు రామకృష్ణ సహకారంతో గురువారం వంట సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరామ్ మాట్లాడుతూ ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులకు దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



అనాకోడేరు హైస్కూల్లో విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేసిన దృశ్యం

భీమవరం అర్బన్: అనాకోడేరులోని డీఎన్నార్ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి వెలుగు పథకం ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 25 మంది విద్యార్థులకు అంధత్వ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి సర్పంచ్ జుత్తిగ కనకదుర్గా వర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు మైనపు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతిలో విద్యార్థులు ఎంతోమంది కంటిచూపు లోపాలతో చదవలేక, వారి సమస్య చెప్పుకోలేక చదువులో వెనుకబడి పోయేవారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సమస్యను పరిష్కరించేందుకు కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. హెచ్‌ఎం బి.వెంకటేశ్వరరావు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బి.షాలేమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉణుదుర్రులో కార్తీక దీపోత్సవం

ఉండి: కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఉణుదుర్రులో గురువారం భక్తులు కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న శివాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలోని చెరువులో మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలు వదిలారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

మత్స్యకారులకు అధిక ప్రాధాన్యం



ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న తిరుమాని నాగరాజు

నరసాపురం: నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మత్స్యకార సామాజిక వర్గానికి అటు నామినేటెడ్ పోస్టుల్లోను, ఇటు స్థానిక సంస్థల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నరసాపురం మండలం వేములదీవి గ్రామానికి చెందిన మత్స్యకార నేత తిరుమాని నాగరాజుకు నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. శుక్రవారం నాగరాజు వేములదీవి గ్రామం నుంచి పట్టణం వరకూ మత్స్యకారులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. ముదునూరిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ నరసాపురం మున్సిపాలిటీకి మొదటి సారిగా మత్స్యకార మహిళను చైర్‌పర్సన్‌గా చేశామన్నారు. అలాగే మొగల్తూరు జెడ్పీటీసీ సభ్యుడిగా మత్స్యకారుడికి అవకాశం కల్పించామని చెప్పారు. రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్‌గా మత్స్యకార మహిళ బర్రి లీలను నియమించామన్నారు. తిరుమాని నాగరాజు మాట్లాడుతూ గతంలో పార్టీలు నియోజకవర్గంలో మత్స్యకారులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నాయన్నారు. మొదటి సారిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మత్స్యకారులకు సరైన అవకాశాలు ఇచ్చారన్నారు. తమ అభ్యున్నతికి సహకారం అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మేలును మత్స్యకారులు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విష్ణు విద్యార్థుల ప్రతిభ

భీమవరం: కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో ఒంగోలులోని రైజ్ కళాశాలలో నిర్వహించిన సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల మహిళల చెస్ పోటీల్లో భీమవరంలోని శ్రీవిష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ విమెన్ కళాశాల విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు చెప్పారు. విజేతలను గురువారం కళాశాలలో అభినందించిన సందర్భంగా వివరాలను విలేకరులకు వెల్లడించారు. చెస్ పోటీల్లో తమ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు డి.సౌజన్య, సాయి వైష్ణవి, విమలా చిత్ర, కె.ఫ్లొరిన్స్ విశేష ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారన్నారు. వీరిలో డి.సౌజన్య, సాయి వైష్ణవి, విమలా చిత్ర సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చెస్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.సునీతను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

క్రైస్తవులు సేవాభావం కలిగి ఉండాలి

పాలకోడేరు: క్రైస్తవులు సాటి మానవుల పట్ల సేవాభావాన్ని కలిగి ఉండాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) రాష్ట్ర అధ్యక్షులు మేడిది జాన్సన్ ఉద్బోధించారు. గురువారం వేంద్ర సుబ్బారాజపురంలో ఎ.శ్యామ్‌బాబు చర్చిలో జరిగిన జిల్లా సమావేశానికి జాన్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్నారు. ఎన్‌సీసీ అన్ని రాష్ట్రాల్లో ఉందని, 17 రకాల సేవలు అందిస్తోందన్నారు. ఏడు నియోజకవర్గాలకు అధ్యక్షులను ఎన్నుకుని, నియామక పత్రాలను అందజేశారు. ఎన్‌సీసీ జిల్లా అధ్యక్షులు ఎ.శ్యాంబాబు, బి.జార్జి ముల్లర్, కార్యదర్శి ఓ.మనోజ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కె.ప్రసాద్‌రావు, ఈద విజయప్రసాద్, గోపే సల్మాన్‌రాజు, మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడిది జాన్సన్

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

నరసాపురం: పట్టణంలోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం మూడవరోజు గ్రంథాలయ ఉద్యమ పితామహులు రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణల సంస్మరణ సభ నిర్వహించారు. నరసాపురం ఎంపీపీ జి.సోనీ, శాస్త్రవేత్త ఆర్ సుబ్బారావు, వైఎన్ కళాశాల హెచ్ఆర్డీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాల అభివృద్ధికి వారు చేసిన కృషిని వివరించారు. పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి, అల్లూరి బాబూరావు పాల్గొన్నారు.

మార్టేరులో..

పెనుమంట్ర: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మార్టేరులోని మండల మానవత సంస్థఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన 140 మంది పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొని చిత్రలేఖనంలో తమ ప్రతిభను ప్రదర్శించారు. మార్టేరు రోటరీ క్లబ్ భవనంలో మానవత అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మానవత ఆత్మీయ కమిటి చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, రోటరీ అధ్యక్షులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుడిమెట్ల రామారెడ్డి, గ్రంథాలయాధికారి టీటీ శివకుమార్ పాల్గొన్నారు.



నరసాపురం: గ్రంథాలయ పితామహులకు నివాళులర్పిస్తున్న దృశ్యం



పెనుమంట్ర: చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో మానవత సభ్యులు

చేపల దొంగకు రూ.2500 జరిమానా

నరసాపురం: చేపల చెరువులో దొంగతనంగా రాత్రిపూట వలవేసి చేపలు దొంగతనం చేస్తున్నట్టు నేరం రుజువు కావడంతో యలమంచిలి మండలం చించినాడకు చెందిన గుజ్జల బెనర్జీకి రూ.2500లు జరిమానా విధిస్తూ గురువారం నరసాపురం జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ తీర్పు చెప్పినట్టు కోర్టు లైజన్ ఆఫీసర్ కె.భాస్కరరావు చెప్పారు. అదే గ్రామానికి చెందిన రుద్రరాజు శ్వర వెంకటసత్యనారాయణరాజు తన చెరువులో ప్రతీరోజూ చేపలు ఎవరో పట్టుకుపోతున్నట్టుగా అనుమానం రావడంతో జూన్ 1, 2020న రాత్రిపూట చెరువు వద్ద కాపలా పెట్టడంతో బెనర్జీ వలతో చేపలు పడుతూ దొరికాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి యలమంచిలి ఎస్సై కె.గంగాధర్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష వేసింది.

మండల సమావేశాల్లో సమస్యలను చర్చించాలి

పెనుమంట్ర: గ్రామాల్లో ప్రజల జీవనం సుభిక్షంగా ఉండాలంటే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలని శాసన మండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ అన్నారు. గురువారం పెనుమంట్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రతినిధిగా విధాన సభకు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ముందుగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సభలో తెలిపిన సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చిత్తశుద్ధితో సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలు సభలో రికార్డు చేసి, జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సభలో లేవనెత్తిన సమస్యలపై అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం వంకా రవీంద్రనాథ్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు సభలో ఘనంగా సత్కరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఈది అనితా ప్రవీణ్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు తమనంపూడి వీర్రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, మాముడురు గ్రామ సర్పంచ్ గూడూరి దేవేంద్రుడు, డిప్యూటీ తహసీల్దార్ ఎలియమ్మ, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ వి.పూర్ణబాబ్జి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాసన మండలి సభ్యుడు వంకా రవీంద్రనాథ్

19న పద్మశాలీ కార్తీక వనసమారాధన

పాలకొల్లు అర్బన్: పద్మశాలీ సంక్షేమ సంఘం కార్తీక వనసమారాధన ఆదివారం పెద సాయిబాబా గుడి రోడ్డులోపి శిడగం సత్యనారాయణ లే అవుట్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘ గౌరవాధ్యక్షుడు నీలంశెట్టి సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మార్కండేయ స్వామి ఉపాసకులు, పద్మశాలీ చరిత్ర ప్రవచకులు బ్రహ్మశ్రీ ప్రభాకర గురూజీ పాల్గొని కార్తీకవన భోజన విశిష్టతను తెలియజేస్తారని పేర్కొన్నారు. అలాగే విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి జాగు సత్యనారాయణ, డాక్టర్ నూలి సత్యనారాయణ, వింజుమూరి గాంధీలకు సత్కారం చేయనున్నట్లు ఆయన వివరించారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

తణుకు అర్బన్: కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తణుకు ఆర్టీసీ డిపో మేనేజరు సప్పా గిరిధరకుమార్ పేర్కొన్నారు. తణుకు డిపోలో గురువారం పంచారామాలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిధరకుమార్ మాట్లాడుతూ ఈనెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో తణుకు డిపో నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. ఈ బస్సులకు రిజర్వేషన్ సదుపాయం ఉందని పల్లె వెలుగు రూ. 700లు, అల్ట్రా పల్లెవెలుగు రూ. 800లు, ఎక్స్‌ప్రెస్ రూ. 900లు, అల్ట్రా డీలక్స్ రూ. 1000లు, సూపర్ లగ్జరీ రూ. 1100లుగా టికెట్ ధరలు నిర్ధారించినట్లు వివరించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసుకునేలా అరుణాచలం, అయ్యప్ప భక్తుల కోసం శబరిమలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివరాలకు 98482 84384, రిజర్వేషన్ కోసం 94404 19144 నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ సదవకాశాన్ని మాలదారులు, భక్తులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.